06ATP27 fff_06ATP27 fff.qxd 13-02-2024 AM 12:20 Page 1



## సరసమైన ధరలకు విక్రయించడం నేరమా....

**బట్టల దుకాణం సీజ్ చర్యలు దుర్మార్గం..... - సిపిఎం పార్టీ**

**గుంతకల్లు, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**



మున్సిపల్ కమీషనర్‌కు వినతిపత్రంను అందచేస్తున్న సిపిఎం పార్టీ శ్రేణులు.


గుంతకల్లు పట్టణంలో సామాన్య మధ్యతరగతి కుటుంబాలకు భారం లేమిగా సరసమైన ధరలకు విక్రయాలు సాగిస్తూ పలువురుకి ఉపాధి అవకాశంగా ఉద్యోగం కల్పనతో వ్యాపారం సాగిస్తున్న బట్టల దుకాణంను దుర్మార్గంగా సీజ్ చేయడంను సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని శ్రేణులు పేర్కొన్నారు. సోమవారం సిపిఎం పార్టీ శ్రేణులు గుంతకల్లు పురపాలక సంఘం కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తూ మున్సిపల్ కమీషనర్ వెంకట రమణయ్యకు వినతిపత్రంను అందచేశారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ శ్రేణులు మాట్లాడుతూ పట్టణంలో వలసలుగా ఇతర రాష్ట్రాల నుండి బ్రతుకుతెరువుగా వర్తకులుగా చెలామణి కావాలన్న కాంక్షతో వివిద వ్యాపారాలు సాగించేందుకు విచ్చేయడం పరిపాటిగా మారింది. ఈక్రమంలో తమిళనాడు రాష్ట్రం నుండి విచ్చేసి పట్టణంలో లక్షలాది రూపాయల వ్యయంతో బట్టల దుకాణం ఏర్పాటుతో గత కొన్ని మాసాలుగా వ్యాపారం సాగిస్తూ పలువురికి ఉపాదిగా ఉద్యోగ అవకాశాలు కల్పించారు. కాని పట్టణంలోని పలువురు వర్తకులుగా తమ ఆధిపత్యం చెలాయింపుతో తమ వ్యాపారాల అధిక లాభార్జనకు అడ్డంకిగా ఉన్న సదరు బట్టల దుకాణంపై కన్నుకుట్టి కుట్రపూరితంగా మున్సిపల్ అధికారులతో సంప్రదింపులతో పోలీసులచే ఆ దుకాణం తొలగించేందుకు కుట్రగా సీజ్ చేయడం దారుణంగా ఉందన్నారు. బిజెపి ప్రభుత్వ రాష్ట్రాల నుండి విచ్చేస్తూ పలు వ్యాపారాలు సాగిస్తూ ఇష్టారాజ్యంగా తమ వ్యాపారాలలో ప్రజల జేబులకు చిల్లులుగా లాభార్జన దిశగా వ్యాపారాలు సాగిస్తున్న తీరులో ఇతర పార్టీల ప్రభుత్వాల రాష్ట్రాల నుండి విచ్చేసి ఉపాధిగా వ్యాపారాలు సాగించడంను అడ్డుకోవడం వారికి తగదన్నారు. ప్రస్తుతం సదరు దుకాణం యజమాని నాణ్యతతో కూడి స్వల్ప లాభాపేక్షతో తక్కువ ధరలకు బట్టలను విక్రయిస్తూ ప్రజలను ఆకట్టుకున్నారన్నారు. సదరు దుకాణం పట్ల ప్రజల్లో విశ్వాసం పెరిగి రద్దీగా పెరుగుతూ అభివృద్ధి చెందుతున్న తీరులో పట్టణంలోని అతి పెద్ద దుకాణాలుగా వెలుగుతున్న వాటి యాజమాన్యాల బృందం సంఘటితంగా సదరు దుకాణం పట్ల ద్వేషంగా విషం కక్కుతూ అధికారులను సమీకరించి ఉద్దేశ్యపూర్వకంగా సీజ్ చేయించడం హేయంగా ఉందన్నారు. ఏదిఏమైనా సదరు దుకాణంను అధికారుల చర్యలు ఉపసంహరించుకుని పట్టణవాసులకు అందుబాటులోకి తీసుకురావాలని, లేనిపక్ష ంలో తమ పార్టీ ఆ దుకాణం యజమానికి అండగా నిలిచి చట్టపరంగా సహకరించేందుకు ఉద్యమాలకు సిద్ధమని మున్సిపల్ అధికారులకు హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి బి.శ్రీనివాసులు, దాసరి శ్రీనివాసులు, జగ్గిలి రమేష్, మారుతి ప్రసాద్, కసాపురం రమేష్, సాకే నాగరాజు, అబ్దుల్లా, ఓబులేసు, జాకీ, ఖాదర్, తిమ్మప్ప, వెంకీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ మార్కండేయస్వామి వారి జయంతోత్సవ వేడుకలు

**- వైదికంగా శ్రీ రుద్ర మహామృత్యుంజయ హోమము... పూర్ణాహుతి...**

**- సాయంత్రం నేత్రానందకరంగా శ్రీవారి రథోత్సవ పట్టణ ఊరేగింపు**

**గుంతకల్లు, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**



వైదికంగా శ్రీ రుద్ర మహామృత్యుంజయ హోమము పూర్ణాహుతి దృశ్యం

గుంతకల్లు పట్టణంలోని బిసిఎస్ కాలనీలోని శ్రీ మార్కండేశ్వర దేవాలయంలో సోమవారం శ్రీ మార్కండేయస్వామి వారి జయంతి మహోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ నేపథ్యంగా దేవాలయంలో శ్రీ బహుత్తమ పద్మశాలీయ మహాజన సంఘం ఆధ్వర్యంలో అర్చక బృందం శ్రీవారి మూలవరులకు ప్రత్యేకంగా పంచామృతాభిషేకాల నిర్వహణతో పాటు విశేష అలంకరణలతో శాస్త్రోక్తంగా పూజలను నిర్వహించారు. ఈక్రమంలో దేవాలయంలో శ్రీ మహాగణపతి పూజ, పుణ్యాహవచనము తదితర పూజలతో పాటు శ్రీవారి మూలవరులకు రుద్రాభిషేకము నిర్వహణతో మహా అలంకారము గావించి ప్రత్యేక పూజలతో భక్తాదులకు దర్శనభాగ్యం కల్పించారు. అలాగే ఉపాలయాలలోని శ్రీ సీతారామలక్ష్మణ సహిత శ్రీ ఆంజనేయస్వామివార్లను, శ్రీ భద్రావతిదేవి, శ్రీభావన్నారాయణస్వామివార్లకు, శ్రీ సుబ్రహ్మణ్యస్వామివార్లకు, ఆదిత్యాది నవగ్రహాలకు, అశ్వర్థనారాయణస్వామివార్లకు, శ్రీఆంజనేయ, గరుత్మంత స్వామివార్ల మూలవరులకు అభిషేకాలతో విశేష అలంకరణలతో ప్రత్యేక పూజలుగా మహామంగళహారతి కార్యక్రమాలను శాస్త్రోక్త ంగా చేపట్టారు. ఈక్రమంలోనే శ్రీవారి జయంతిని పురస్కరించుకుని మహామృంతుజయ హోమమును వైదికంగా నిర్వహించి పూర్ణాహుతి గావించారు. అనంతరం భక్తాదులకు తీర్థప్రసాదం వితరణగా పంపిణీ చేశారు. తదుపరి కార్యక్రమంలో భాగంగా సాయంత్రం శ్రీవారి ఉత్సవమూర్తులను ఓ ట్రాక్టర్ వాహనంలో విశేష విద్యుత్ పుష్పముల అలంకరణల నడుమ ఉపస్థితింపచేసి ప్రత్యేక పూజల నిర్వహణతో శ్రీ పద్మశాలీయ కులబాంధవుల కుటుంబ సమేతం హాజరుగా పట్టణ ప్రధాన పురవీధుల మీదుగా రథోత్సవమును ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి హాజరుతో ప్రారంభించారు. సదరు శ్రీవారి రథోత్సవం కార్యక్రమం భక్తులు నేత్రానందకరంగా దర్శించుకున్నారు. రథోత్సవ ఊరేగింపు రాత్రి దేవస్థానంకు చేరుకోవడం, తదుపరి సంఘం సభ్యులు విందు కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## శ్రీ నెట్టికంటునికి శాస్త్రోక్తంగా తిరుమంజనం, మన్యుసూక్తహోమము

**గుంతకల్లు, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**



దేవస్థానం ఇఓ వై.భద్రాజి పర్యవేక్షణలో శ్రీవారి మన్యుసూక్తహోమము పూర్ణాహుతి దృశ్యం

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి వారి దేవాలయంలో శ్రీస్వామివారి జన్మనక్షత్రం పూర్వాభాద్రా నక్షత్రంను పురస్కరించుకుని ప్రత్యేక పూజలుగా తిరుమంజన స్నపన (అభిషేకాలు), మన్యుసూక్త హోమము తదితర పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరిగాయి. ఆలయ యాగశాలలో సోమవారం దేవస్థానం కార్యనిర్వహణాధికారి వై.భద్రాజి పర్యవేక్షణలో ఆలయ వేదపండితులు, అర్చక బృందం సంయుక్తంగా శ్రీవారి ఉత్సవమూర్తికు గంధం, పంచామృతాభిషేకాలుగా తిరుమంజన స్నపనతో పాటు మన్యుసూక్త హోమములను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, ఆలయ సిబ్బంది, భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షులు నరేష్ 9వ వర్ధంతి

**ధర్మవరం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) మాజీ జిల్లా అధ్యక్షులు నరేష్ 9వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం తన తోటి విద్యార్థి సంఘాల నాయకులు శీలా విజయ్‌కుమార్, ఇనప బత్తిని ప్రసాద్, నామాల నాగార్జున ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో తరగతి విద్యార్థినీలకు అల్పాహారాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నరేష్ భౌతికంగా మన మధ్య లేకపోయినా నిరంతరం వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని విద్యార్థుల సమస్యల కోసం అనేక కార్యక్రమాలు ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఉమాపతి, కన్వీనర్ రమణ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ బంగళాలో చోరీ

**శ్రీసత్యసాయిజిల్లా, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త ప్రతినిధి:**

శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బంగళా నందు సోమవారం చోరీ జరిగినట్లు విశ్వసనీయ సమాచారం. ఆ రోజు మధ్యాహ్నం కలెక్టర్ బంగళా నందు బంగారు ఆభరణాలు చోరీకి గురైనట్లు తెలుస్తున్నది. ఈ విషయాన్ని కలెక్టర్ జిల్లా పోలీస్ ఉన్నాతాధికారులకు తెలపడంతో సత్వరమే ఒక సిఐ, ఎస్ఐలు డాగ్ స్క్వాడ్‌తో సంఘటనా స్థలానికి చేరుకొని పరిసర ప్రాంతాలను పరిశీలించినట్లు తెలియవస్తున్నది. ఇప్పటికే ఇందుకు సంబంధించిన ఓ అనుమానిత వ్యక్తిని అదుపులోకి తీసుకొని పోలీసులు విచారిస్తున్నట్లు సమాచారం. బంగళాలో జరిగిన చోరీ విషయాన్ని గోప్యంగా ఉంచి పోలీసులు అత్యంత లోతుగా ఆ ప్రాంతంలోని సిసి కెమెరాలను పరిశీలించి డాగ్ స్క్వాడ్, క్లూస్ టీంలతో దర్యాప్తు సాగిస్తున్నట్లు తెలుస్తున్నది. శ్రీసత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నందు గట్టి భద్రత నడుమ ఉన్న కలెక్టర్ బంగళాలో ఈ చోరీ జరగడం పట్ల పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు పోలీసులు తెలియజేయాల్సి ఉంది. దీనిపై కలెక్టర్‌ను సంప్రదించేందుకు ప్రయత్నించగా ఆయన అందుబాటులోకి రాలేదు.

## వాసవి మహిళా జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

**ధర్మవరం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ధర్మవరం పట్టణంలో గల వాసవి మహిళా జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏఓ అధికారికి ఏఐఎస్ఎఫ్ డివిజన్ నాయకులు శివ వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా సెలవు దినములలో ఇష్టానుసారంగా కళాశాల తరగతులు నిర్వహించడం పలు మార్లు ఫిర్యాదు చేసినా అధికారులు ఫీజులు వసూలు చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రదీప్, మహేస్, ప్రవీణ్, పవన్, రాజా తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్దలతో మారెమ్మదేవత, సేవాలాల్ విగ్రహప్రతిష్ట

**రామగిరి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**



మండలంలోని ఆర్.కొత్తపల్లి గ్రామంలో సోమవారం తెల్లవారు జామున మారెమ్మదేవి విగ్రహ ప్రతిష్ట, గిరిజనుల ఆరాధ్యదైవం సేవాలాల్ విగ్రహాన్ని భక్తి శ్రద్దలతో ప్రతిష్ఠించారు. ఆర్.కొత్తపల్లి తండాకు చెందిన గిరిజనులు, గ్రామస్తులు సహకారంతో ఈ ప్రతిష్టోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం సాయంత్రం అమ్మవారి సేవాలాల్ ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. తెల్లవారు జామున 4:30 గంటల నుంచి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట గావించారు. ఈ సందర్భంగా హోమాలు నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి పుష్పాలంకరణ చేశారు. ఈ సందర్భంగా అమ్మవారి పలువురు భక్తులు దర్శించుకున్నారు. అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.

## నామమాత్రంగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

**పుట్టపర్తి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త**



కౌన్సిల్ సమావేశం దృశ్యం

మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నామమాత్రంగా నిర్వహించారు. కోరం లేక కౌన్సిల్ హాలు వెలవెలపోయింది. సోమవారం మున్సిపల్ ఛైర్మన్ తుంగా ఓబుళపతి అధ్యక్షతన జిరగిన ఈ సమావేశంలో 20 మంది కౌన్సిలర్లకుగాను 9 మంది సభ్యులు మాత్రమే హాజరయ్యారు. అయినప్పటికీ కోరం లేకనే సమావేశం తూతూ మంత్రంగా నిర్వహించారు అత్యవసరంగా మధ్యాహ్నం 03:00 గంటలకు ప్రకటించిన ఈ సమావేశం 4:00 గంటలైనా మెజారిటీ సభ్యులు హాజరు కాలేదు. దీంతో ఉన్నవారితోనే సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులలో సిసి రోడ్లు నిర్మాణానికి రూ.18 లక్షలు మంజూరు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. అలాగే తాగునీరు సమస్య పరిష్కారానికి 5 లక్షలు కేటాయిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు చెరువు భాస్కర్ రెడ్డి, సాయి గీత మాట్లాడుతూ, త్రాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యంపై దృష్టి పెట్టాలని కోరారు. మోటార్లు చెడిపోవడంతో పలు వార్డులలో నీటి సమస్య ఏర్పడిందన్నారు. వెంటనే మోటార్లు మరమ్మత్తులు చేయించి నటి సమస్య పరిష్కరించాలని కోరారు. అనంతరం సమావేశం ముగిసిందని ఛైర్మన్ ప్రకటించారు. కమీషనర్ అంజయ్య మాట్లాడుతూ, సభ్యులు లెవనెత్తిన అంశాలపై తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంట మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కొనంకి అశోక్‌కుమార్

**పుట్టపర్తి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త**



కోనంకి అశోక్‌కుమార్

ఎపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా వరుసగా మూడవ పర్యాయం కోనంకి అశోక్‌కుమార్‌ను ఎన్నిక చేసినట్లు ఆయన తెలియజేశారు. ఈ మేరకు విజయవాడలో సోమవారం జరిగిన కౌన్సిల్ సమావేశం నందు ఈ ఎంపిక జరిగిందన్నారు. కాగా గత 22 సంవత్సరాలుగా ఎపిటిఎఫ్ నాయకులుగా వివిధ హోదాల్లో పని చేసి ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యల పరిష్కారానికి విశేష కృషి చేసిన అశోక్‌కుమార్‌ను మరో మారు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నుకోవడం పట్ల ఎపిటిఎఫ్ శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షులు కోడూరు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి ఆర్.చంద్ర, గౌరవాధ్యక్షులు పి.వి.మాధవలు హర్షం వ్యక్తం చేశారు.

## అలంకార ప్రాయంగా మారిన సిస్టం వాటర్ ట్యాంకు..!

**-పాత మోటారు చెడిపోయి పక్షం రోజులైనా స్పందించని పంచాయతీ**

**ఉరవకొండ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**



ప్రారంభించి నెలరోజులు కాకముందే అలంకార ప్రాయంగా మారిన సిస్టం వాటర్ ట్యాంక్

పట్టణంలోని 7వ వార్డు పోతప్పకట్ట వీధిలోని సత్యనారాయణపేటలో నూతనంగా ఏర్పాటు చేసిన సిస్టం వాటర్ ట్యాంక్ అలంకార ప్రాయంగా మారి ంది. కాలనీలో నీటి సమస్యను పరిష్కరిం చాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మో హన్‌రెడ్డి అభివృద్ధి నిధుల నుండి మంజూరైన 1.5 లక్షల రూ పాయలతో నూతనంగా సిస్టం వాటర్ ట్యాంకు ను ఏర్పాటు చేసి గతనెల 14వ తేదీన ప్రజాప్రతి నిధు లు ప్రారంభించారు. అయితే సదరు సిస్టం వాటర్ ట్యాంకుకు కొత్త మోటారుకు బదులు పాత మోటా రు ఏర్పాటు చేసిన ఫలితంగా అది పక్షం రోజుల కితమే కాలిపోయింది. దీంతో ట్యాంకు నిరుపయో గంగా మారగా నూతన మోటారు ఏర్పాటు చేయ డానికి మేజర్ గ్రామ పంచాయతీ చొరవ చూపడం లేదని స్థానికులు వాపోతున్నారు. ప్రజాప్రతినిధు లు, అధికారులు స్పందిస్తారో లేదో వేచి చూడాల్సి ఉంది.

## సూర్యనారాయణస్వామి ఆలయంలో జరిగే రథసప్తమి వేడుకలకు విచ్చేయండి

**-ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, యువనేత వై.భీమరెడ్డిలను ఆహ్వానించిన ఆలయ కమిటీ**

**ఉరవకొండ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ప్రసిద్ధ సూర్యనారాయణస్వామి ఆలయంలో ఈనెల 15, 16 తేదీల్లో రెండు రోజులపాటు జరిగే రథసప్తమి వేడుకలకు విచ్చే యాలని ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరా మిరెడ్డి, యువనేత వై.భీమరెడ్డిలను ఆలయ కమిటీ ఆహ్వానించింది. సోమ వారం వజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామంలోని ఎమ్మెల్సీ స్వగృహానికి వెళ్లిన ఆలయ కమిటీ ఛైర్మెన్ సి.చిరంజీవి, సభ్యులు ఎర్రిస్వామి, నారాయణ స్వామి, లోకేష్ తదితరులు ఈమేరకు ఆహ్వాన పత్రికలను వారికి అందజేశారు.

## నేడు పుట్టపర్తికి నారా భువనేశ్వరి

**పుట్టపర్తిటౌన్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త**



పుట్టపర్తి విమానాశ్రయంలో పరిశీలిస్తున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి, నారా భువనేశ్వరి మంగళవారం పుట్టపర్తి నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఈ మేరకు సోమవారం శ్రీ సత్యసాయి విమానాశ్రయంను మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పరిశీలించారు. గన్నవరం విమానాశ్రయం నుండి ప్రత్యేక విమానంలో పుట్టపర్తి సత్యసాయి విమానాశ్రయానికి ఆమె చేరుకుంటారని, ఇక్కడి నుండి పుట్టపర్తి పుట్టపర్తి మండలం గాజులపల్లి గ్రామానికి, అలాగే ఓబుళదేవరచెరువు మంలంలోని గాజుకుంటపల్లి గ్రామాలలో పర్యటించనున్నారు. చంద్రబాబును 51 రోజుల పాటు అక్రమ కేసులు బనాయించి జైలులో పెట్టడాన్ని జీర్ణించుకోలేక మనస్థాపంతో మృతిచెందిన బాధిత కుటుంబాలను భువనేశ్వరీ పరామర్శించి ఆర్థిక సాయం చేయనున్నట్లు మాజీమంత్రి పల్లె తెలిపారు. ఆమె పర్యటన నేపథ్యంలో ముందస్తుగా సోమవారం నియోజకవర్గంలోని రెండు గ్రామాలను పర్యటించి బాధిత కుటుంబాలకు సమాచారం అందించామన్నారు.

## జిల్లా ఎస్పిని కలుసుకున్న ఎఆర్ ఆర్ఐ

**పుట్టపర్తి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త**



ఎస్పికి పుష్పగుచ్చం అందిస్తున్న ఎఆర్ ఆర్ఐ చంద్రశేఖర్

ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా శ్రీసత్యసాయి జిల్లా పోలీస్ కార్యాలయం ఎఆర్ ఆర్ఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చంద్రశేఖర్ సోమవారం జిల్లా ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ మేరకు జిల్లా ఎస్పి ఛాంబర్ నందు ఎస్పికి పుష్పగుచ్చం అందించి తనను తాను పరిచయం చేసుకున్నారు. ఎస్పి ఆయనను అభినందించి సమర్థవంతగా విధులు నిర్వహించి మంచిపేరు తెచ్చుకోవాలని సూచించారు.

## కాలయాపన చేయకుండా ఎస్సీ వర్గీకరణ చేపట్టాలి

**-ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యం.రాజు**

**ఉరవకొండ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**



విలేఖరులతో మాట్లాడుతున్న ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యం.రాజు తదితరులు

కాలయాపన చేయకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ వెంటనే చేపట్టాలని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యం.రాజు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహం ఆవరణంలో ఆయన పార్లమెంటు అధ్యక్షుడు రాయంపల్లి వెంకటేష్, తాలుకా అధ్యక్షులు రాంపురం చెన్నప్ప, ప్రధాన కార్యదర్శి కౌకుంట్ల సురేష్, నియోజకవర్గ కార్యదర్శి యం.రామాంజినేయులుతో కలిసి మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ కోసం గత 30 సంవత్సరాలుగా ఎంఆర్‌పిఎస్ నిర్విరామ పోరాటం చేస్తూనే ఉందన్నారు. ఆర్.జె.ప్రకాష్ ఆధ్వర్యంలో సుప్రీం కోర్టులో కేసు వేయగా ఏ రాష్ట్రాల పరిధిలో ఆ రాష్ట్రాలు వర్గీకరణ చేసుకోవచ్చని చెప్పడం జరిగిందన్నారు. అయితే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి చర్యలు తీసుకోకుండా కమిటీలతో కాలయాపన చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పార్లమెంటు సమావేశాల్లో వర్గీకరణ బిల్లు పెట్టి ఆమోదించి వెంటనే అమలు చేయకుంటే పెద్దఎత్తున ఉద్యమాలు చేపడుతామని స్పష్టం చేశారు.

## రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అవమానపరిస్తే ఆందోళనలు

**-ఎంఆర్‌పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కౌకుంట్ల రవి**

**ఉరవకొండ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద కర్‌ను అవమానపర్చాలని చూస్తూ సహించేది లేదని రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను చేపడతామని ఎంఆర్‌పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కౌకుంట్ల రవి అన్నారు. సోమవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ కడప జిల్లా పులివేందులలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ పాదాలవద్ద భారతరత్న అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం భారత జాతిని అవమానించినట్లేనన్నారు. అందబ్కెర్ విగ్రహాన్ని అక్కడి నుండి తొలగించి మరొకచోట ఆయన గౌరవానికి భంగం కలుగకుండా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకు వచ్చే ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెబుతామన్నారు.

## గుండెపోటుతో పెద్ద కౌకుంట్ల మాజీ సర్పంచ్ పయ్యావుల వెంకటేశ్వర ప్రభు మృతి

**-రేపు స్వగ్రామం పెద్ద కౌకుంట్లలో జరుగనున్న అంత్యక్రియలు**

**ఉరవకొండ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**



మండల పరిధిలోని పెద్ద కౌకుంట్ల పంచాయతీ మాజీ సర్పంచ్ పయ్యావుల వెంకటేశ్వర ప్రభు (73) గుండె పోటుతో మరణించారు. సోమవారం ఉదయం ఆయనకు ఉన్నఫలంగా ఆరోగ్యం క్షిణించి గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆయనకు భార్య పద్మ, ఇద్దరు సంతానం కాగా కొడుకు కొన్నేళ్ళ క్రితమే మరణించగా కుమార్తె శ్రీలత అమెరికాలో ఉంటోందని సమాచారం. ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్‌కు స్వయాన చిన్నాన్న అయిన పయ్యావుల వెంకటేశ్వర ప్రభు గత 2014-19 మధ్య పెద్ద కౌకుంట్ల మేజర్ పంచాయతీకు సర్పంచ్‌గా బాధ్యతలు నిర్వహించారు. సోమవారం రాత్రికి ఆయన భౌతిక కాయం స్వగ్రామం పెద్ద కౌకుంట్ల చేరుకుంటుందని, బుధవారం అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యుల ద్వారా తెలియవచ్చింది.

## ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్న ఆర్ఎంపీ వైద్యుడు

**-ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకున్న వైనం**

**ఉరవకొండ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**



ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన ఆర్ఎంపీ వైద్యుడు దొండ లక్ష్మినారాయణ

పట్టణంలోని అంబేద్కర్‌నగర్ కాలనీలో నివాసముండే ఆర్ఎంపీ వైద్యుడు దొండ లక్ష్మినారాయణ అలియాస్ లక్ష్మిపతి (47) ఆర్థిక ఇబ్బందులతో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నాడు. సోమవారం మధ్యాన్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో సీలింగ్ కడ్డీకు చీరతో ఉరి బిగించుకొని మరణించాడు. అతను స్థానిక పాత స్టేట్ బ్యాంకు రోడ్డులో ప్రథమ చికిత్స కేంద్రం నిర్వహిస్తుండగా చాలా కాలంగా క్లినిక్ సక్రమంగా జరుగక ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నాడని పోలీసులు తెలిపారు. ఆయనకు భార్య కుళ్లాయమ్మ, ఇద్దరు కుమార్తెలు, ఒక కొడుకు ఉన్నారు. కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు శవపరీక్షల అనంతరం మృతదేహాన్ని వారికి అప్పగించారు.

## ప్రజలకు మరింత చేరువ కావాలి

**-జిల్లా ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి**

**పుట్టపర్తి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త**



స్పందనలో సమస్యలు అడిగి తెలుసుకుంటున్న జిల్లా ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి

ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం చూపడమే స్పందన కార్య క్రమం ముఖ్యఉద్దేశ్యమని, పోలీసులు వారి సమస్యలు పరిష్కరించి ప్రజలకు మరింత చేరువ కావాల్సిన అవసరం ఉందని శ్రీసత్యసాయి జిల్లా ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్పందన కార్యక్రమంలో భాగంగా జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ప్రజలతో ఎస్పి స్వయంగా 30 మంది అర్జీలు స్వీకరించారు. ఎస్పి వారితో ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలను తక్షణం పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్పితో పాటు అదనపు ఎస్పి ఎన్.విష్ణు, లీగల్ సెల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, డిసిఆర్‌బి సిఐ సతీష్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## ధాతృత్వం చాటుకున్న పోలీసులు

**పుట్టపర్తి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త**



బాధితులకు నగదు, భోజనం అందిస్తున్న పోలీసులు

గత రెండు రోజులుగా లగేజ్‌ను పోగొట్టుకొని కుటుంబమంతా పస్తులుండి ఇబ్బందులు పడుతున్న వారిని శ్రీసత్యసాయి జిల్లా పోలీసులు ఆదుకొని ధాతృత్వం చాటుకున్నారు. వివరాల ప్రకారం, అల్లూరి సీతారామ రాజు జిల్లాకు చెందిన ఓ కుటుంబం వారం రోజుల క్రితం పుట్టపర్తి బాబా దర్శనానికి వచ్చారు. అయితే తమ వెంట తెచ్చుకున్న లగేజి, సెల్‌ఫోన్, డబ్బులు పోగొట్టుకోవడంతో ఒక వికలాంగుడు, ముగ్గురు మహిళలు, చిన్న పిల్లలతో సహా అందరూ మూడు రోజులలో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీంతో సోమవారం ప్రజా ఫిర్యాదుల దినోత్సవం స్పందన సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయానికి కుటుంబంతో పాటు వచ్చి వారు తమ దీన గాథ చెప్పుకోవడంతో ఇందుకు స్పందించిన కొందరు పోలీసులు వెంటనే వారికి భోజన సదుపాయం కల్పించి ప్రయాణానికి కావాల్సిన తగిన ఖర్చులను తమ తోటి మిత్రులతో కలసి తలా ఓ చెయ్యి వేసి సమకూర్చారు. దీంతో వారు పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేసుకున్నారు.

## అంబేద్కర్ బాలికల గురుకులంలో తాగునీటి సమస్యను పరిష్కరించండి

**-రెవిన్యూ అధికారులకు విన్నవించిన టీఎన్ఎస్ఎఫ్ నాయకులు**

**ఉరవకొండ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**



రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణకు వినతిపత్రం అందిస్తున్న టీఎన్ఎస్ఎఫ్ నాయకులు

పట్టణంలోని శివరామిరెడ్డి కాలనీలోగల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని టీఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు ప్యారం భరత్, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి బి.యం.సుధాకర్ కోరారు. సోమవారం వారు ఈ మేరకు మండల తహశీల్దార్ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. 600 మందికిపైగా విద్యార్థినులు చదువుకొంటున్న గురుకులంలో తాగడానికి గుక్కెడు నీటికి, ఇతరత్రా అవసరాలు గత 20 రోజుల నుండి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గురుకులంలో డ్రైనేజీ సరిగ్గా లేకపోవడం, పరిసరాలు శుభ్రంగా లేని కారణంగా విద్యార్థినులు జ్వరాలతో బాధపడుతున్నారని ప్రస్తుతం టైఫాయిడ్‌తో ఆరుగురు విద్యార్థినులు చికిత్స తీసుకొంటున్నారన్నారు. గురుకులంలోని శుద్ధనీటి ప్లాంటు రెండు నెలలుగా పనిచేయడంలేదని అయినా మరమ్మతులు చేయించలేదన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో కొనసాగుతున్న ఇష్టారాజ్యంపై ఎన్ని పిర్యాదులు చేసినా ఎంఈఓ స్పందించడంలేదని ఆరోపించారు.

## జాతీయ సమైక్యత శిబిరానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని కె.శిరీష

**-ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ**

**ఉరవకొండ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**



కాలేజ్: ఎంపిక పాత్రాన్ని విద్యార్థినికు అందిస్తున్న ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ

కర్నాటక రాష్ట్రం, ఖాన్‌పూర్ జిల్లా బెలగావిలో ఈనెల 20 నుంచి 26వ తేదీ వరకు జరుగుతున్న జాతీయ సమైక్యత శిబిరానికి ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తృతీయ సంవత్సరం బీఎస్సీ చదువుతున్న విద్యార్థిని కె.శిరీష ఎంపికైందని కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ తెలిపారు. పట్టణంలోని స్థానిక కళాశాలలో సోమవారం ఆయన విద్యార్థినికు ఆయన ఎంపిక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ మాట్లాడుతూ కళాశాలకు చెందిన విద్యార్థినికు జాతీయ సమైక్యత శిబిరంలో పాల్గొనే అవకాశం రావడం హర్షించదగ్గ విషయమన్నారు. విద్యార్థిని ఇప్పటికే జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో అనేక బహుమతులు సాధించిందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా॥బి.వెంకటరాముడు, ఎన్.ఎ.అల్తాఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## కోరంలేక మండల సర్వసభ్య సమావేశం వాయిదా..!

**-కేవలం ఐదుగురు ఎంపీటీసీలు మాత్రమే హాజరు**

**-15న సమావేశం జరుగుతుందని ఎంపీడీఓ వెల్లడి**

**ఉరవకొండ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**



సమావేశాన్ని ఈనెల 15కు వాయిదా వేస్తున్నట్లు ప్రకటిస్తున్న ఎంపీడీఓ యం.డి.అమృత్‌రాజ్

ఉరవకొండ మండల సర్వసభ్య సమావేశం కోరం లేక వాయిదా పడింది. ఉదయం 11 గంటలకు సమావేశం జరుగాల్సి ఉండగా అరగంట ఆలస్యంగానే ఎంపీపీ యం.నరసింహులు అధ్యక్షతన ఎంపీడీఓ యం.డి.అమృత్‌రాజ్ ఆధ్వర్యంలో సమావేశం ప్రారంభంకాగా జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ హాజరయ్యారు. అయితే 23 మంది సభ్యులున్న మండల పరిషత్‌లో కోరం ఉండాలంటే 1/3వ వంతు మంది సభ్యులు సమావేశానికి హాజరు కావాల్సి ఉండగా ఎంపీపీ కాదని మరో ఐదుగురు సభ్యులు మాత్రమే హాజరయ్యారు. దీంతో ఎంపీపీ, ఎంపీడీఓలు కొద్దిసేపు వేచి చూసిన తరువాత కూడా ఎంపీటీసీల సంఖ్య పెరుగకపోవడంతో ఎంపీడీఓ యం.డి.అమృత్‌రాజ్ మాట్లాడుతూ కోరంలేని కారణంగా సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఒక సమావేశానికి మరొక సమావేశానికి మధ్య 90 రోజుల వ్యవధి ఉండాలని పంచాయతీరాజ్ చట్టం చెబుతోందని చట్టం మేరకు 90 రోజుల గడువు ముగియడానికి ఇంకా సమయం ఉన్నందున సమావేశాన్ని ఈనెల 15న నిర్వహించాలని నిర్ణయించామని ప్రకటించారు. సమావేశానికి ఎంపీటీసీలతోపాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు కూడా దుమ్మా కొట్టినట్లు గుర్తించిన ఎంపీడీఓ ఏఏ శాఖల అధికారులు రాలేదో పరిశీలించి వారు 15న జరిగే సమావేశానికి తప్పక హాజరయ్యేలా వారికి సమాచారం అందించాలని కార్యాలయ సీనియర్ సహాయకులుకు ఆదేశించారు. కాగా ఎంపీటీసీ సమావేశానికి ఉద్దేశపూర్వకంగానే నిరసన తెలియజేయడానికి హాజరు కాలేదని తెలియవచ్చింది.

